ప్రజల మాట ప్రగతి బాట

బాన్సువాడ నియోజకవర్గం

## మేమంతా స్పీకర్ పోచారం వెంటే

- సంపూర్ణ మద్దతు తెలిపిన పలు కుల సంఘాల సభ్యులు
- ఏకగ్రీవ తీర్మాన పత్రాల అందజేత



బాన్సువాడలో స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న వెల్మ సంఘం సభ్యులు

బాన్సువాడ/కోటగిరి, నవంబర్ 2 : స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాల జోరు కొనసాగుతున్నది. గ్రామస్తులు, కుల సంఘాల సభ్యులు వచ్చే ఎన్నికల్లో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. బాన్సువాడలోని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని ఆయన స్వగృహంలో కోటగిరి మండలం ఎత్తొండ గ్రామానికి చెందిన వెల్మ సంఘం సభ్యులు, మండలంలోని సోమేశ్వర్ గ్రామ మైనార్టీలు గురువారం మర్యాదపూర్వకంగ కలిసి ఏకగ్రీవ తీర్మాన పత్రాలను స్పీకర్‌కు అందజేశారు. ఎత్తొండ నుంచి 60 కుటుంబాలు వెల్మ కులస్తుల మద్దతూ పూర్తిగా పోచారం సార్‌కే ఉంటుందన్నారు. 30 దేవంగ కుటుంబాల కులస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతూ తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, నాయిని మొగులయ్య, ఎత్తొండ గ్రామ సర్పంచ్ సిరిగిరి సాయిబాబు, ఉప సర్పంచ్ సుజాత దేవేందర్, ఎంపీటీసీ సయ్యద్ ఫారుక్ తదితరులు, కోటగిరి దేవంగ సంఘం అధ్యక్షుడు విష్ణు, నర్సింహులు, దేవంగ సంఘం నాయకులు వడ్డే గంగారాం, దత్తు, డి.శ్రీనివాస్, నాగభూషణం,రమేశ్ తదితరులు ఉన్నారు.



స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న సోమేశ్వర్ గ్రామానికి చెందిన ముస్లిములు

## ఎత్తొండలో తాళం ఉన్న ఇంట్లో చోరీ

కోటగిరి, నవంబర్ 2 : కోటగిరి మండలం ఎత్తొండ గ్రామంలో మంత్రి పోశవ్వ గతనెల 31న ఇంటికి తాళం వేసి ఆమె తన కూతురు ఇంటికి బోధన్ వెళ్లింది. తిరిగి ఈ నెల 2వ తేదీన ఉదయం 7 గంటలకు ఇంటికి చేరుకుంది. ఇంటి తాళం పగులకొట్టి ఉన్నదని, లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న నగదు చోరీకి గురైందని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. బాధితురాలు మంత్రి పోశవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పోచారానికి మద్దతుగా ఊరూరా ప్రచారం



తాడ్కోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సంగెంలో హోటల్‌లో చాయ్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు

బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/బాన్సువాడ/కోటగిరి/మోస్రా (చందూర్), నవంబర్ 2 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాసరెడ్డిని ప్రజలు ఆదరించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బుడ్మి, బోర్లం సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం, సంగ్రాం నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని సంగెం, నస్రుల్లాబాద్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం చేస్తున్నారు. సంగెం గ్రామంలో ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ హోటల్‌లో చాయ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, నస్రుల్లాబాద్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంది మల్లేశ్, నాయకులు ప్రతాప్ సింగ్, మోహన్, కలీల్, మైశాగౌడ్, సాయిలు, అజ్గర్ అలీ, నర్సింహులు గౌడ్, ఇమ్రాన్, రాంబాబు, సాయి, మామిడి భూమ య్యా, అంబం సాయిలు తదితరులు ఉన్నారు. బాన్సువాడతోపాటు మండలంలోని సోమేశ్వర్, తిర్మలాపూర్, కోనాపూర్, బుడ్మి, నాగారం, రాంపూర్, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయిని మొగులయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీనివాస్, బయ్యాల కృష్ణ, మొగులయ్య, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. ఉమ్మడి కోటగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి కోటగిరి మండలంలో ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. మోస్రా మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బూత్ లెవల్ కన్వీనర్ దేవేంద ర్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలీం, యూసుఫ్, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.



నస్రుల్లాబాద్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



సోమేశ్వర్ గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మోస్రాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు

బాన్సువాడ, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని బాన్సువాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో భుజంగరావు తెలిపారు. స్థానిక డీఎస్పీ నోడల్ అధికారి జగన్నాథరెడ్డితో కలిసి గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 3 నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎవరేని ఇతర నియోజకవర్గాల వారు బాన్సువాడ నియోజకవర్గంలో పోటీ చేస్తే ఓటర్ జాబితా సర్టిఫైడ్ కాపీ వెంట తేవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో సదరు అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా తెరిచి ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో 258 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వాటిలో 73 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 21 రూట్లు ఏర్పాట్లు చేశామని, 21 మంది సెక్టోరియల్ అధికారులు ఉంటారని తెలిపారు. 258 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండడంతో ప్రత్యేకంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్టీ, ఎస్ఎస్టీ టీంలు పర్యవేక్షిస్తాయని తెలిపారు. బాన్సువాడ ఎన్నికల వ్యయ, ఖర్చుల అబ్జర్వర్‌గా కానియసింగ్‌ను నియమించారని రిటర్నింగ్ అధికారి వివరించారు. ఆయన వెంట డీఎస్పీ జగన్నాథరెడ్డి, డీఏవో సువర్ణ, రూరల్ సీఐ మురళి, తహసీల్దార్ జనార్దన్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ సీనియర్ నాయకులు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

రుద్రూర్, నవంబర్ 2 : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విండో మాజీ చైర్మన్ గంగారాం, విండో డైరెక్టర్ సుదర్శన్‌ను గురువారం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాన్సువాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ నారోజి గంగారాం, బీఆర్ఎస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సంగయ్య, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, బాపూజీ లింగం తదితరులు ఉన్నారు.

## రేపు స్పీకర్ పోచారం ఎన్నికల ప్రచారం షురూ..



మాట్లాడుతున్న ఎంపీపీ రఘు, మాజీ జడ్పీటీసీ సతీశ్, ఎంపీటీసీ సందీప్ పటేల్

బాన్సువాడ, నవంబర్ 2 : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ నెల 4న ఎన్నికల నామినేషన్ వేస్తున్న సందర్భంగా మొదటగా బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ శ్రీవేంకటేశ్వర ఆలయంలో శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, బాన్సువాడ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ వేస్తారని ఎంపీపీ రఘు తెలిపారు. అనంతరం స్పీకర్ పోచారం ఎన్నికల ప్రచారాన్ని బీర్కూర్ మండలం నుంచే ప్రారంభిస్తారన్నారు. మొదటగా తిమ్మాపూర్, బీర్కూర్, కిష్టాపూర్,

### గ్రామాల్లో దిశా నిర్దేశం చేసిన బీఆర్ఎస్ మండల నాయకులు

చించోల్లి గ్రామాల్లో శనివారం నాలుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఆయా గ్రామా ల్లో గురువారం మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీశ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలకు స్పీకర్ పోచారం ఎన్నికల ప్రచారం కోసం వస్తున్న సందర్భంగా గ్రామాల్లో మాట్లాడేలా స్థలాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ శనివారం స్పీకర్ పోచారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీటీసీ సందీప్ పటేల్, ఆయా గ్రామాల సర్పంచులు పుల్లెని బాబు, అంబయ్య, తదితరులు ఉన్నారు.

## వర్నిలో చెక్ పోస్టు వద్ద నగదు స్వాధీనం

వర్ని, నవంబరు 2 : వర్ని మండలం మల్లారం గ్రామం చెక్ పోస్టు వద్ద గురువారం పలు వాహనదారుల నుంచి రూ.2,20,420 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. వాహనదారులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన నలుగురు వ్యక్తుల నుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎన్నికల అధికారికి అప్పగించినట్లు వివరించారు.